అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 210 | 09-09-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

అందరితో చర్చించిన
తరవాతే కెసిఆర్ నిర్ణయం
కాళేశ్వరం నీరు వాడుకుంటూ
బద్నాం చేస్తారా
మీడియా సమావేశంలో
కెటిఆర్ విమర్శలు

పేజీ 2లో

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం



- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్ముడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు– సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.

వార్త 2లో





పేజీ 2లో

## ట్రంప్ పాదరసం లాంటి వాడు

ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం
ట్రంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి
కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..
- ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రం 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

పేజీ 2లో



జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది.



## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

బిజెపితో బిఆర్ఎస్
లోపాయకారి మద్దతు
రైతులు ఆందోళన చెందుతున్నా
కేంద్రం రాజకీయం
మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్
ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్
ఎటువైపో చెప్పాలని డిమాండ్

పేజీ 2లో

## 21 నుంచి దసరా సెలవులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికే ఓవైసీ మద్దతు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మజ్లిస్ తన మద్దతు ప్రకటించింది.



సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి ఫోన్ చేసి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో.. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడమే సమంజసమని భావిస్తున్నట్లు ఒవైసీ పేర్కొన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు– 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఆయనకే తమ ఓటు అని ఓవైసీ ప్రకటించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

2 లో..




## కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

### సిఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు.సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటు–ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.



2 లో..

## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు.

# ట్రంప్ పాదరసం లాంటి వాడు

### ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం

### ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి

### కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్(ఉ÷ఎశ ÷సషపూ) కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. ?భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పుచేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లు-గా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు. ఇండియా ఎప్పటికీ ఇండియాగానే ఉంటు-ంది. ఇండియా నాగరిక దేశం. భారత్ మరే ఇతర దేశాన్ని అనుసరించదు. ప్రతిఒక్క దేశంతో స్నేహ సంబంధాలు కోరుకుంటు-ంది. వ్యాపారం చేస్తుంది. కానీ, ఇతరుల ఆదేశాలకు తలొగ్గదు' అని ఫాబియన్ చెప్పారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

### ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి

### ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం

### సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్

### సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

### ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు- తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు- సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు-, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు-గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది.

# కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

### బిజెపితో బిఆర్ఎస్ లోపాయకారి మద్దతు

### రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం

### మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేందప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు- ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

### బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

### అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం

### కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా

### మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ-ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరఫున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

### ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం

### ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు

### మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం


### మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి

### తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం

### గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళు తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళు ్ తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.



# శాంతియుత వాతావరణం శ్రీరామరక్ష ! (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,**

కుటుంబాల సముదాయమే సమాజం. కుటుంబసభ్యుల సత్ప్రవర్తన సమాజానికి శ్రీరామరక్ష. ఇంటి యజమాని ధర్మపరుడైతే సంతానం అదే బాటలో నడుస్తుంది. గృహస్థుడి వ్యక్తిత్వమే గృహానికి ఆలంబన. గృహిణి సహనశీలతే ఇంటి సౌభాగ్యం. ఇటుకలతో కట్టినంత మాత్రాన ఇల్లు ఇల్లు కాదు. సత్యం, ధర్మం పునాదులపై ఇల్లు నిలబడాలి. ఆప్యాయతానురాగాల గోడలుండాలి. దయ, శాంతం ఇంటికి అలంకారాలు కావాలి. శుభ కార్యాచరణ, పరోపకారత్వం కుటుంబసభ్యుల జీవనరాగం కావాలి. విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న పిల్లలతో ఇల్లు కళకళలాడాలి. వృద్ధులను ఆదరించే గృహాలలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. భగవన్నామస్మరణతో అలరారే గృహాల నుంచి వెలువడే ఆధ్యాత్మిక సంపద సమాజాన్ని పావనం చేస్తుంది. అలాంటి సమాజమే దేశానికి అవసరం. ప్రతి ఒక్కరూ తమవంతుగా ధర్మబద్ధులుగా ఉండాల్సిన అసవరం ఉంది. అప్పుడే సమాజంలో శాంతి సాధ్యం అవుతుంది. ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు. చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం- బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండాఆపేదెవరని ఆలోచిస్తే- మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది.

# తెరుచుకున్న శ్రీవారి ఆలయం

## గ్రహణంతో శుద్ధి కార్యక్రమాల అనంతరం దర్శనం

**తిరుమల,**

చంద్రగ్రహణం ముగియగానే తిరుమలలో ఆలయ ద్వారాలు మళ్లీ భక్తుల కోసం తెరుచుకున్నాయి. గ్రహణం కారణంగా మూసివేసిన ఆలయాన్ని శుద్ధి కార్యక్రమాల అనంతరం తిరిగి ప్రారంభించారు. గ్రహణం వీడిన వెంటనే ఆలయంలో సంప్రోక్షణ, పవిత్ర కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం కలియుగ దైవం శ్రీనివాసుడికి ఏకాంతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ పూజల తర్వాత భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేయడం జరిగిందని టీటీడీ అధికారులు చెప్పారు. అలాగే, శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులకు జారీ చేసే టోకెన్లు కూడా రద్దు చేస్తున్నట్లు- తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు తెలియజేశారు. సాధారణంగా తెల్లవారుజామునే శుద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి ఆలయ ద్వారాలను తెరిచారు. గ్రహణం కారణంగా ఏర్పడిన ఈ ప్రత్యేక పరిస్థితుల మధ్య, తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.

# జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు

## నిల్వ చేసుకోవాలన్న ఆలోచన వద్దు

## రైతులకు మంత్రి అచ్చన్నాయుడు సూచన

**శ్రీకాకుళం**

ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.



అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

## ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

**హైదరాబాద్,**



పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

## జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు

**ముంబై,**



అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మోబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు- నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు. కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు- పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు. దీంతో రైతులకు పురుగుల మందులపై భారీగా లబ్ధిచేకూరనుంది.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కేంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదిరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేధావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్ధం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.



## ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి

**న్యూఢిల్లీ,**

తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు- చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.

## అనంతలో వింత దొంగలు

### ఎత్తుకెళ్లిన హుండీ డబ్బు తిరిగి వాపస్

**అనంతపురం**

జిల్లాలో ఆసక్తికర సంఘటన చోటు-చేసుకుంది. నెల క్రితం ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.. అందులోని డబ్బును తిరిగి తెచ్చి అక్కడే పెట్టి వెళ్లారు. బుక్కరాయసముద్రం చెరువుకట్ట వద్ద ఉన్న ముసలమ్మ ఆలయంలో ఈ ఘటన జరిగింది. చోరీ చేసిన నగదుతో పాటు ఓ లేఖను దొంగలు ఆలయం వద్ద ఉంచి వెళ్లారు. హుండీలో నగదు దొంగిలించడంతో తమ పిల్లలు అనారోగ్యం బారిన పడ్డారని లేఖలో పేర్కొన్నారు. దొంగలు తిరిగి తెచ్చిన నగదును ఆలయ నిర్వాహకులు లెక్కించారు. మొత్తం నగదు రూ.1,86,486 ఉన్నట్లు- వారు తెలిపారు. అమ్మవారి మహత్యం వల్లే దోచుకెళ్లిన నగదును దొంగలు తిరిగి తెచ్చిపెట్టారని ఆలయ నిర్వాహకులు చెప్పారు.

## వార్డర్ తలపగులగొట్టి ఇద్దరు ఖైదీల పరారు

**అనకాపల్లి,**

చోడవరం సబ్‌జైలు నుంచి ఇద్దరు ఖైదీలు పారిపోయిన ఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. జైలులో వంట పని కోసం ఖైదీలను బయటకు తీసుకువచ్చారు. ఆ సమయంలో మాడుగుల చోరీ కేసులో రిమాండ్‌లో ఉన్న బెజవాడ రాము అనే ఖైదీ హెడ్‌వార్డర్ రాజుపై సుత్తితో దాడి చేశాడు. అనంతరం రాజు వద్ద నుంచి తాళాలు లాక్కున్నాడు. ఆ తర్వాత ప్రధాన ద్వారంకి తాళం వేసి పారిపోయాడు. అతన్ని వెతికి వస్తానని ఫించన్ డబ్బు కాజేసిన కేసులో రిమాండ్‌లో ఉన్న మరో ఖైదీ పంచాయతీ మాజీ కార్యదర్శి రవికుమార్ కూడా పరార్ అయ్యాడు. తలకు తీవ్రంగా గాయం కావడంతో హెడ్‌వార్డర్ రాజును ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరారైన ఇద్దరు ఖైదీల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## టీచర్‌గా ఉన్న నాకు రాజకీయ భిక్ష

### చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన అనిత

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు మారుపేరని.. తనకు మార్గదర్శకుడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో ఎంతో మంది ముఖ్యమంత్రులను, మంత్రులను, ఉన్నత స్థాయి వ్యక్తులను తయారు చేసిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. ఓ సామాన్య ఉపాధ్యాయురాలిగా ఉన్న నన్ను గుర్తించి ఓ రాజకీయ నాయకురాలిగా తీర్చిదిద్ది, హోంమంత్రి స్థాయికి తెచ్చిన ఘనత చంద్రబాబుదే. అడుగడుగునా తనను ప్రోత్సహిస్తూ, ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలిగించిన గురువు, దైవం ముఖ్యమంత్రి చంద్రబాబుకి గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని పాదాభివందనం చేస్తున్నాను. ప్రతిక్షణం ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు నడిపిస్తూ వారి శిష్యురాలు అని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని మాట ఇస్తున్నానని అనిత పేర్కొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశృతి

### నిమజ్జనానికి వెళ్లిన యువకుడు మృతి

**మెదక్,**

జిల్లాలో విషాదం చోటు- చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.-

## ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

### హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి

### జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు

### ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు- చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి

**విజయవాడ,**

మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

### ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు

**విజయవాడ,**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో ముగ్గురు కీలక నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. శనివారం ఈ కేసు విచారణ జరిపిన ఏసీబీ కోర్టు ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని గంటల్లోనే ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో మే 13న అరెస్టయిన బాలాజీ గోవిందప్పను, మే 16న ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ కేసు నమోదు కావడం ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఇవాళ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు.

## ముంబైలో ఉగ్ర బెదరింపులు

### నిందితుడిని పట్టుకున్న పోలీసులు

### స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

**ముంబయి,**

దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు-దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్వినీ కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు- నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు- వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో -క్రై-మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ- -టె-ర్రరిస్ట్ స్కాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

## మద్దతు ధరల కోసం ఆందోళన

### రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు

**గుంటూరు,**

న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టి చెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగా వచ్చిన బెయర్ నీ మార్చాలని కోరారు. పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాలనుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్‌ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

## క్రేన్ కిందపడి విశ్రాంత ఉద్యోగి మృతి

**రంగారెడ్డి,**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గాయత్రి నగర్‌లో విషాదం చోటు- చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళు న్న విశ్రాంత ఉద్యోగి ప్రసాద్‌బాబు (65) క్రేన్ ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్ నడపడంతో నడుచుకుంటూ వెళ్తున్న ప్రసాద్‌బాబు.. వాహనం ముందు టైరు తగిలి కిందపడిపోయాడు. ఆ తర్వాత క్రేన్ అతనిపై నుంచి తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## రాస్ టేలర్ సంచలన నిర్ణయం.. రిటైర్‌మెంట్ వెనక్కి..

న్యూజిలాండ్ దిగ్గజ ఆటగాడు రాస్ టేలర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన టేలర్ తాజాగా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నాడు. అయితే.. ఈ సారి అతడు న్యూజిలాండ్ తరుపున ఆడడం లేదు. సయోవా అనే పసికూన జట్టు తరుపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా టేలర్ వెల్లడించాడు 'రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. సయోటా జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ఎంతో గర్వపడుతున్నా. ఇదొక గొప్ప పునరాగమనంగా మారుతుందని ఆశిస్తున్నాను. నా వారసత్వం, సంస్కృతి తరుపున ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా.' అని 41 ఏళ్ల టేలర్ శుక్రవారం తెలిపాడు. వెల్లింగ్‌టన్‌కు చెందిన రాస్ టేలర్ 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. కివీస్ తరుపున 112



టెస్టులు, 236 వన్డేలు, 102 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 44.7 సగటుతో 7683 పరుగులు చేశాడు. ఇందులో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక వన్డేల్లో 47.5 సగటుతో 8607 పరుగులు చేశాడు. ఇందులో 21 శతకాలు, 51 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 26.1 సగటుతో 1909 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు అర్ధశతకాలు ఉన్నాయి. టేలర్ 2008 నుంచి 2014 వరకు ఐపీఎల్ ఆడాడు. 55 మ్యాచ్‌ల్లో 25.4 సగటుతో 1017 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధశతకాలు ఉన్నాయి. రాస్ టేలర్ తల్లి సయోవా మూలాలు కలిగి ఉంది. ఆమె వారసత్వంతోనే టేలర్ కు సమోవా పాస్‌పోర్టు కూడా వచ్చింది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం అతడు మరో జట్టు తరుపున ఆడేందుకు నిరీక్షించాల్సిన మూడేళ్ల సమయం పూర్తైంది. 2026లో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీకి సయోవా అర్హత సాధించాలంటే క్వాలిఫయర్స్ టోర్నీ ఆడాల్సి ఉంటుంది. ఆసియా-పసిఫిక్ రీజియన్ తరుపున క్వాలిఫయర్‌లో సమోవా అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది.



## వరుసగా మూడోసారి ఫైనల్?కు దూసుకెళ్లిన అల్కరాస్

2025 యూఎస్ ఓపెన్?లో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ పోరాటం ముగిసింది. తాజాగా జరిగిన పురుషుల సింగిల్స్? సెమీఫైనల్?లో ప్రపంచ నంబర్ 2 కార్లోస్ అల్కరాస్?ను ఢీ కొట్టిన జకోవిచ్ 6-4, 7-6 (4), 6-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో జకోవిచ్ యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాడు. అసాధారణ పోరాటంతో మ్యాచ్?లో నెగ్గిన అల్కరాస్ ఫైనల్?కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్?కు ఇది వరుసగా మూడో గ్రాండ్? స్లామ్ ఫైనల్? కావడం విశేషం. ఈ సెమీస్?లో 22 ఏళ్ల అల్కరాస్? పూర్తి ఆధిపత్యం సాధించాడు. తొలి సెట్?లోనే జకోవిచ్?ను 6- 4తేడాతో ఓడించి లీడ్?లోకి దూసుకెళ్లాడు. ఇక రెండో సెట్?లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు సాగింది. ఈ సెట్?లో జకోవిచ్ బాగా పోరాడాడు. అల్కరాస్?కు అంత ఈజీగా ఇవ్వలేదు. దీంతో గేమ్ టై బ్రేక్?కు వెళ్లింది. అయినప్పటికీ పట్టు వదలని అల్కరాస్ ఈ సెట్?నూ 7-6 (7/4) తో గెలుచుకున్నాడు. రెండో సెట్? హోరాహోరీగా సాగగా, మూడో సెట్ మాత్రం వన్?సైడ్?గా సాగిపోయింది. తొలి రెండు సెట్లలో ఉన్న అదే జోరును అల్కరాస్



కొనసాగించాడు. దీంతో ఆఖరి సెట్?లో అతడికి జకోవిచ్ నుంచి ఎలాంటి పోటీ ఎదురుకాలేదు. ఈ సెట్?ను అల్కరాజ్ 6-2 తేడాతో ఈజీగా గెలుచుకొని, ఫైనల్స్?కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్ ఈ ఫైనల్?లో స్థానం సాధించిన తొలి ప్లేయర్?గా నిలిచాడు. అలాగే ఫైనల్?లో జనిక్ సినర్?తో అల్కరాజ్? తలపడనున్నాడు. మరోవైపు, పురుషుల సింగిల్స్?లో రెండో సెమీస్?లో జనిక్ సినర్ (ఇటలీ)- ఫెలిక్స్ (కెనడా) పోటీపడ్డారు. ఈ మ్యాచ్?లో జనిక్ సినర్ అద్భుత విజయం నమోదు చేశాడు. అతడు ఫెలిక్స్?పై 6-1, 3-6, 6-3, 6-4 తేడాతో



విజయం సాధించాడు. ఈ మ్యాచ్?లో తొలి సెట్ నెగ్గిన సినర్, రెండో సెట్?లో తడబడ్డాడు. ఈ రౌండ్?లో ఫెలిక్స్ 3-6తో నెగ్గాడు. ఆ తర్వాత రెండు వరుస సెట్లలో సినర్ అధిక్యం ప్రదర్శించాడు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా రెచ్చిపోయాడు. ఫలితంగా చివరి రెండు సెట్లను 6-3, 6-4 తేడాతో గెలుచుకున్నాడు. దీంతో ఫైనల్?కు అర్హత సాధించాడు. అతడు అల్కరాస్?తో టైటిల్ పోరులో ఆడనున్నాడు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 07న జరగనుంది.కాగా, ఈ మ్యాచ్?కు ముందు జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. 38ఏళ్ల వయసులో 14వసారి యూఎస్ ఓపెన్ సెమీస్?కు అర్హత సాధించాడు. ఈ క్రమంలో అత్యధికసార్లు ఈ ఘనత సాధించిన జిమ్మీ కానర్స్ (14) రికార్డును సమం చేశాడు. దీంతోపాటు ఒకే కేలండర్ ఇయర్?లో నాలుగు గ్రాండ్?స్లామ్స్? సెమీస్ ఫైనల్స్?కు అర్హత సాధించిన ప్లేయర్?గానూ జకోవిచ్ రికార్డు కొట్టాడు.

ఒకే కేలండర్ ఇయర్?లో నాలుగు గ్రాండ్?స్లామ్స్? సెమీస్ ఫైనల్స్?కు అర్హత సాధించడం జకోవిచ్?కు ఇది ఏడోసారి. అయితే ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయస్కుడు జకోవిచ్? కావడం విశేషం. ఈ ఘనత సాధించిన నాటికి జకోవిచ్ వయసు 38 ఏళ్ల 94 రోజులు.

## ఆసియా కప్‌లో భారత్ రికార్డులు

### ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి..

2025 ఆసియా కప్?కు సమయం దగ్గరపడుతోంది. మరో మూడు రోజుల్లోనే ఈ మినీ టోర్నమెంట్?కు తెర లేవనుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్?లో టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 09న ప్రారంభమై, ఇదే నెల 28న ముగుస్తుంది. అయితే 1984లో ప్రారంభమైన ఈ టోర్నీ సక్సెస్?ఫుల్?గా 16ఎడిషన్లు పూర్తి చేసుకుంది. ఇక 17వ ఎడిషన్?కు సర్వం సిద్ధమైంది. ఈ టోర్నీలో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది. అయితే మినీ వరల్డ్?కప్?గా పిలుచుకునే ఈ ఆసియా కప్?లో భారత్?దే పూర్తి డామినేషన్ ఉంది. ఈ టోర్నీ ప్రారంభం నుంచి చివరి ఎడిషన్ (2023) దాకా అనేకసార్లు టీమ్ఇండియా ఆధిపత్యం ప్రదర్శించింది. గడిచిన కొన్నేళ్లలో అనేక రికార్డులు నెలకొల్పింది. ఆయా రికార్డులు ఇప్పటివరకు అసలు బ్రేక్ అవ్వలేదు.ఆసియా కప్?లో భారత్ అత్యధిక సార్లు ఛాంపియన్?గా నిలిచిన జట్టుగా కొనసాగుతోంది. హిస్టరీలో ఏకంగా 11సార్లు ఫైనల్?కు చేరిన భారత్, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు టైటిల్ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇన్నిసార్లు ఛాంపియన్?గా నిలవలేదు. భారత్ తర్వాత అత్యధికంగా శ్రీలంక ఆరుసార్లు టైటిల్ సాధించింది. ఇక ఈసారి కూడా



టీమ్ఇండియా టైటిల్ ఫేవరెట్?గా బరిలోకి దిగుతోంది. 16ఎడిషన్ల ఆసియా కప్ చరిత్రలో ఈ టైటిల్?ను వరుసగా మూడుసార్లు గెలుచుకున్న రికార్డు భారత్ పేరిటే ఉంది. టీమ్ఇండియా 1988, 1991, 1995 ఎడిషన్లలో వరుసగా మూడుసార్లు ఛాంపియన్?గా నిలిచింది. 2004, 2008 వరుసగా రెండుసార్లు శ్రీలంక టైటిల్ నెగ్గింది. కానీ హ్యాట్రిక్ కొట్టలేకపోయింది. టీమ్ఇండియా కూడా 2016, 2018లో రెండుసార్లు గెలిచింది. కానీ, 2022 లో ఓడిపోవడంతో రెండోసారి హ్యాట్రిక్ కొట్టే ఛాన్స్ మిస్ అయ్యింది. ఈ టోర్నీ ఫైనల్?లో అతి తక్కువ బంతుల్లోనే మ్యాచ్? నెగ్గిన ఘనత టీమ్ఇండియాది. 2023 ఎడిషన్ టోర్నీలో భారత్ ఈ



ఫీట్ నమోదు చేసింది. ఇందులో శ్రీలంకను ఎదుర్కొన్న భారత్ కేవలం 37 బంతుల్లోనే (6.1 ఓవర్లు) వికెట్ కోల్పోకుండా నెగ్గింది. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకే ఆలౌటైంది. మహ్మద్ సిరాజ్ 6, హార్దిక్ పాండ్య 3, జస్ప్రీత్ బుమ్రా 1 వికెట్ పడగొట్టారు. అనంతరం ఈ టార్గెట్?ను భారత్ 6.1 ఓవర్లలోనే ఛేదించింది. ఆసియా కప్ ఇప్పటివరకు వన్డే, టీ20 ఫార్మాట్?లో జరిగింది. అయితే ఈ టోర్నీలో అత్యధిక సిక్స్?లు బాదిన రికార్డు టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. ఆసియా కప్?లో రోహిత్ మొత్తం 37 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 40 సిక్స్?లు బాదాడు. అందులో వన్డేల్లో 28, టీ20 ఫార్మాట్?లో 12 సిక్స్?లు ఉన్నాయి. టోర్నీ హిస్టరీలో పరుగులు పరంగా భారీ విజయం సాధించింది కూడా టీమ్ఇండియానే. 2008 ఎడిషన్?లో హాంకాంగ్‌పై భారత్ 256 పరుగుల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీ చరిత్రలో ఇదే అతిపెద్ద విజయం. ఈ రికార్డు ఇప్పటికీ భారత్ పేరిటే ఉంది.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( అక్షర కలం

)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాల వెంటనే చెల్లించాలంటూ ధర్నా



చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు సోమవారం నాడు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్(సిఐటియు ) యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి,ఈ మేరకు యం పి డి ఓ జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, జంగయ్య, సత్తెమ్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపోను యూరియా నిల్వలు ఉన్నాయని రైతులెవరు అధైర్య పడవద్దని

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి:




ఈ మేరకు సోమవారం అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లా లో సోమవారం 640 మెట్రిక్ టన్నులలో 520 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని,ఇంకా 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే మంగళవారం (9.9.2025) న అదనంగా 420 మెట్రిక్ టన్నుల యూరియా అన్ని పిఎసిఎస్ మరియు డీలర్ కేంద్రాల్లో అందుబాటులోకి వస్తుందని, దానితో కలుపుకొని మొత్తం గా 540 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు జిల్లాలో ఉంటాయని స్పష్టం చేశారు. రానున్న రెండు రోజుల్లో జిల్లా కు మరో 860 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా అవుతున్నదని తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు చేస్తున్నదని, అందువల్ల రైతులెవ్వరు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి నిల్వ చేయకూడదని కోరారు.

# ఎన్సిడీ ప్రోగ్రాం ఆన్ లైన్ భాధ్యతలు ఎఎన్ఎంలకు చెప్పవద్దు

మంగపేట, సెప్టెంబర్ 08 ( అక్షర కలం ) : ఎన్సిడీ ప్రోగ్రాం ఆన్ లైన్ భాధ్యతలు ఎఎన్ఎంలకు చెప్పవద్దని కోరుతూ మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎఎన్ఎంలు సోమవారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తుమ్మ స్వప్నితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎఎన్ఎంలు మాట్లాడుతూ ఎన్సిడీ ప్రోగ్రాంలో ఎఎన్ఎంతో స్క్రీనింగ్ టెస్టులతో పాటు ఆఫ్ లైన్లో రిపోర్టులు తయారు చేయాలని గతంలో తమకు తెలిపారన్నారు. దాంతో తాము అదే విధంగా పని చేస్తున్నామని అన్నారు. కాగా ఇటీవల తమను ఆఫ్ లైన్ తో పాటు ఆన్ లైన్ లో కూడా రిపోర్టులు చేయాలని మమ్ములను మరలా ఒత్తిడి చేస్తున్నారన్నారు. వాస్తవానికి ఆన్ లైన్ చేసే పని ఎఎన్ఎంలది కాదన్నారు. ఆన్ లైన్ చేసే భాద్యత ఎఎన్ఎంలకు కాకుండా మరెవరికైనా అప్పజెప్పాలని అన్నారు. ఇప్పటికి చాలా యాప్స్ ఉండటం కారణంగా ఎఎన్ఎంలు తీవ్ర ఒత్తిడికి గురవాదంతో పాటు అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్నామన్నారు. బీపీ , షుగర్, స్పాండి లైటిస్ తదితర వ్యాధులతో ఎఎన్ఎంలు ప్రస్తుతం సతమతమవుతున్న మన్నారు. ఎఎన్ఎంలు రోజుకి 10 నుండి 12 గంటల పాటు పని చేయలసి వస్తుందని, ఒకవైపు ఫీల్డ్ వర్క్ మరోవైపు %ూఅశ్రీఱఅవ% వర్కులు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎఎన్ఎంలను ఎన్సిడీ ప్రోగ్రాం ఆన్ లైన్ ప్రోగ్రాం వర్క్ నుండి మినహాయించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు ఎట్టి జమునా రాణి, ఎన్.పద్మ, ఎ.జయమ్మ, పి.తిరుమల, ఎం.ఎర్రమ్మ, కే.లలిత, జే.మమత, ఈ.నాగలక్ష్మి, ఎన్. నాగ శిరీష, పీ.సులోచన, సీహెచ్. జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పని భారం తగ్గించాలంటూ ఏఎన్ఎంల ఆందోళన



చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న పలు రకాల ఏఎన్ఎం లకు పని భారం తగ్గించాలని నిరసిస్తూ సోమవారం నాడు మండల కేంద్రంలో గల చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏఎన్ఎంలు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఏ ఎన్ఎమ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏఎన్ఎం లకు ఎన్సిడి నుండి తప్పించాలని పలు రకాల ఆన్లైన్ ల నుండి పనిభారం తగ్గించాలని ఆందోళన చేశారు ఈ కార్యక్రమంలో ఎం పద్మ ఎం నాగరాణి బి స్వరాజ్యం బి సరళ బి శైలజ ఏ విజయ సిహెచ్ స్వప్న పి రిబిక పుష్ప ధనమ్మ స్వరాజ్యం మంగమ్మ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణి కార్యక్రమం



సూర్యాపేట సెప్టెంబర్ 8 అక్షర కలం ప్రతినిధి :

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

సూర్యాపేట సెప్టెంబర్ 8 అక్షర కలం ప్రతినిధి :



పోలీస్ కార్యాలయాల తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూర్యాపేట రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు. కార్యాలయం నందు రికార్డులను మంచిగా నిర్వహించాలని



పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నమోదు పక్కాగా ఉండాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సర్కిల్ ఎస్సైలు సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, చివ్వెంలా ఎస్సై మహేశ్వర్ పెనపహాడ్ %ూ×% గోపికృష్ణ, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి ఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, %జఎ% సందీప్ ఉన్నారు.

# రైతులకు శుభవార్త..యూరియా పంపిణీకి మరిన్ని కేంద్రాలు..!!

అక్షర కలం /ప్రతినిధి :

తెలంగాణలో యూరియా కోసం పడిగాపులు కాస్తోన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు యూరియా పంపిణీకి మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ మేరకు వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి ఒక ప్రకటనలో తెలియజేశారు. యూరియా పక్కదారి పట్టకుండా పకడ్బందీగా రైతు వేదికల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ యూరియా కేంద్రాలు 12 వేల వరకు ఉన్నట్లు చెప్పిన ఆయన.. ఎక్కువ మంది రైతులు ప్రభుత్వ కేంద్రాల వద్దనే కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని.. అందువల్లే ఆయా కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడుతుందని తెలిపారు. కాగా రైతుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయశాఖ అదనంగా రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల ద్వారా యూరియా పంపిణి చేయడానికి ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నుండి పలు జిల్లాలోని రైతు వేదికల ద్వారా రైతులకు యూరియా అందిస్తున్నట్లు అగ్రికల్చర్ డైరెక్టర్ బి గోపి స్పష్టం చేశారు. కాగా యూరియా పంపిణీపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాలతో ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ కార్యాలయం నుండి మానిటరింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సీజన్ వరకే రైతు వేదికల్లో యూరియా పంపిణి కొనసాగనున్నట్లు తెలిపారు.

# నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ చెల్లింపులను ప్రైవేటు ఇన్సూరెన్స్ లకు అప్పగించవద్దు. - ఎస్. ఎల్ పద్మ టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి



సూర్యాపేట సెప్టెంబర్ 8 అక్షర కలం ప్రతినిధి:

భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ లకు అప్పగించడాన్ని విరమించుకోవాలని టియుసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం,ఆవశ్యకత ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 12000 రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విదంగా భవన నిర్మాణ రంగ కార్మికులకు క్లెయిమ్ చెల్లింపులను ప్రవేట్ ఏజన్సీ లకు ఇవ్వదాన్ని వ్యతిరేకించాలని,సహజ మరణానికి 5 లక్షలు,పెళ్లి, డెలివరీ గిఫ్ట్ లకు లక్ష రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,ఖాళీలను భర్తీ చేసి, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు గులాం, కోశాధికారి ఐతరాజు వెంకన్న, సభ్యులు సాహెబ్ హుస్సేన్, పుప్పాల అంజయ్య, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# "వాట్సాప్ చాట్ బోట్ " ద్వారా విద్యుత్ వినియోగదారుల సంబంధిత ఫిర్యాదులు, సేవలు పొందే అవకాశం

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( అక్షర కలం )



విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం తెలంగాణ నార్తర్న్ పవర? డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టీజీఎన్ పీడీసీఎల్) ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను వినియోగంలోకి తెచ్చి "వాట్సాప్ చాట్ బోట్ " ద్వారా కూడా వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవలు పొందే సదుపాయాన్ని కల్పించినట్లు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు. వినియోగదారు తమ మొబైల్ వాట్సాప్లో 7901628348 నంబర్కు "హాయ్" అని పంపగానే, "వెల్కమ్ టూ టీజీఎన్ పీడీసీఎల్ కాల్ సెంటర్ " అని సందేశం అందుతుంది. వెంటనే రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ వంటి ఆప్షన్లు వస్తాయి. కంప్లైంట్ నమోదు చేసే విధానం:వినియోగదారు యూనిక్యూ సర్వీస్ నెంబర్ ఎంటర్ చేస్తే, వెంటనే ఆ విద్యుత్ సర్వీస్ వివరాలు ప్రదర్శించబడతాయి. వివరాలను ఓకే చేసిన తరువాత, కంప్లైంట్కు సంబంధించిన విభాగాల మెనూ కనిపిస్తుంది. వినియోగదారు తాను ఎదుర్కొంటున్న సమస్యను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు లేదా నేరుగా ఏజెంట్తో చాట్ చేయవచ్చు. కంప్లైంట్ నమోదు అయిన వెంటనే ప్రత్యేక కంప్లైంట్ ఐడి సృష్టించబడుతుంది. ఆ వివరాలు వినియోగదారునికి ఎస్ ఎం ఎస్ రూపంలో అందుతాయి.

ఫాలో అప్ సదుపాయం:

ఫిర్యాదు సంబంధిత అధికారికి పంపబడుతుంది. వినియోగదారు ఎప్పుడైనా కంప్లైంట్ ఐడి ద్వారా తన సమస్య పురోగతిని ట్రాక్ చేసుకోవచ్చు. సమస్య పరిష్కారం అయిన తరువాత వినియోగదారునికిఐ.వి.ఆర్.ఎస్ కాల్ వస్తుంది. సమస్యపై ఫీడ్బ్యాక్ ఇవ్వమని అడుగుతారు. వినియోగదారు సంతృప్తి చెందనట్లయితే, అదే కంప్లైంట్ను మళ్లీ రీఓపెన్ చేసుకునే అవకాశం ఉంది.

అదనపు సదుపాయాలు:

టీజీ ఎన్ పి డి సి ఎల్ అధికారిక వెబ్సైట్ .టీజీ ఎన్ పి డి సి ఎల్.కమ్ లో కూడా "వాట్సాప్ ఐకాన్ " అందుబాటులో ఉంది. వినియోగదారులు ఆ ఐకాన్పై క్లిక్ చేసి నేరుగా చాట్ చేయవచ్చు. అదనంగా, టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని ఆయన తెలిపారు.

ప్రయోజనాలు:

సాంకేతికతను సద్వినియోగం చేసుకుని వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, సమయాన్ని ఆదా చేయడం,పారదర్శకతను కాపాడటం ఈ చాట్ బాట్ ప్రత్యేకత అని ఆయన ఎస్ఈ అన్నారు. ఈ కొత్త సదుపాయం ద్వారా వినియోగదారులకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందే అవకాశం ఉందని డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రతిపక్ష బంజారా నాయకులు కుట్రలు మానుకోవాలని హితవు

## – గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( అక్షర కలం )

గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రాజు ఆధ్వర్యంలో బంజారా సోదరుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య



అతిథిగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు రసపుత్ సీతారాంనాయక్ విచ్చేసి కావాలని కొందరు ప్రతిపక్ష బంజారా నాయకులు వారి స్వార్ధ రాజకీయాల కోసం బంజారా కులాన్ని వాడుకోవాలని చూస్తున్నారని, సీతక్క అన్ని కులాలను సమంగా చూసే మహోన్నత నాయకురాలు అని, 1976 లో లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చిందే కాంగ్రెస్ పార్టీ అని, మనకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించి, ప్రజా ప్రతినిధులను చేసి అభివృద్ధిలోకి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ సందర్భముగా సీతారాంనాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లాలో చాలా బలంగా ఉండడంతో ఓర్చుకోలేని కొందరు ప్రతిపక్ష పార్టీ నేతలు కావాలని సీతక్క ని బద్నాం చేయాలని కులం కుంపట్లు పెడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక






# ఆ పొగడ్తలకు అసలు కారణం ఇదేనా?

కన్నడభామ రుక్మిణి వసంత్ బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాలీవుడ్ టాక్. రీసెంట్‌గా 'మదరాసి'తో సందడి చేసిన ఈ అందాలభామ ప్రస్తుతం ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దీనితోపాటు మరో ప్రస్టేజియస్ ప్రాజెక్ట్‌లో కూడా రుక్మిణి భాగం కానున్నట్టు తెలుస్తున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. సుకుమార్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే.'పెద్ది' తర్వాత రామ్‌చరణ్ చేసే సినిమా ఇదే కావడం గమనార్హం. ఈ సినిమాలో కథానాయికగా రుక్మిణి వసంత్ ఖారారైనట్టు సమాచారం. రీసెంట్‌గా 'మదరాసి' సినిమా ప్రమోషన్స్‌లో తనకు రామ్‌చరణ్ అంటే ఇష్టమంటూ తెగ పొగిడేసింది రుక్మిణి వసంత్. ఆ పొగడ్తలకు అసలు కారణం ఇదేనంటూ ఫిల్మ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.



# అభిమానులకు అక్షయ్ పుట్టినరోజు కానుక

1987లో 'ఆజ్' చిత్రంతో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు అక్షయ్‌కుమార్. 38ఏండ్ల తన నట జీవితంలో ఎన్నో చిరస్మరణీయమైన పాత్రల్ని పోషించారాయన. అంతేకాదు, ఆయన సమకాలికుల్లో ఏడాదికి ఎక్కువ సినిమాల్లో నటించిన క్రెడిట్ కూడా అక్షయ్‌దే. ఈ కారణంగానే తక్కువ సమయంలోనే 200వ చిత్రానికి చేరవయ్యారాయన. నెల 9న అక్షయ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా తన 200వ చిత్రాన్ని అక్షయ్ ప్రకటించబోతున్నారని సమాచారం.అభిమానులకు కానుకగా ఈ ప్రకటన ఉండబోతున్నదని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారట.



# ఉత్కంఠను కలిగించే విద్రోహి

రవిప్రకాశ్, శివకుమార్, చరిష్మా శ్రీకర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'విద్రోహి'. వి.ఎస్.వి. దర్శకత్వంలో విజ్ఞన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మించిన ఈ చిత్రం నిర్మాణం పూర్తి చేసుకొని, విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు.అగ్ర దర్శకుడు వి.వి.వినాయక్ పాటకు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇప్పటివరకూ రాని కొత్త పాయింట్‌తో ఈ సినిమా రూపొందించామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని దర్శకుడు వి.ఎస్.వి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం మెగా మ్యూజిక్ అధినేత పప్పుల కనకదుర్గారావు కూడా పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సతీశ్ ముత్యాల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.



ఉత్కంఠను కలిగించే విద్రోహి

రవిప్రకాశ్, శివకుమార్, చరిష్మా శ్రీకర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'విద్రోహి'. వి.ఎస్.వి. దర్శకత్వంలో విజ్ఞన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మించిన ఈ చిత్రం నిర్మాణం పూర్తి చేసుకొని, విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు.అగ్ర దర్శకుడు వి.వి.వినాయక్ పాటకు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఇప్పటివరకూ రాని కొత్త పాయింట్‌తో ఈ సినిమా రూపొందించామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని దర్శకుడు వి.ఎస్.వి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీఎం మెగా మ్యూజిక్ అధినేత పప్పుల కనకదుర్గారావు కూడా పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సతీశ్ ముత్యాల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.



# ప్రపంచ సినిమా షేకయ్యేలా?

ప్రస్తుతం దేశంలో నిర్మితమవుతున్న పాన్ వరల్డ్ సినిమాల్లో '%యూవీదీ% 29' అగ్రభాగంలో ఉంటుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కథానాయకుడిగా విఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడమే ఈ హైప్‌కు కారణం. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగే అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం కెన్యాలో జరుగుతున్నది. ఈ షెడ్యూల్‌కు చెందిన ఆసక్తికరమైన వివరాలు కూడా బయటకు వచ్చాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జేమ్స్ కామెరాన్ చేతుల మీదుగా విడుదల చేసేందుకు రాజమౌళి సన్నాహాలు చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి.



# నష్ట పరిహారం చెల్లించన తర్వాత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



**అక్షర కలం /ప్రతినిధి :**

565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు ప్లాట్లు ఇల్లు కోల్పోతున్న వారికి పూర్తిగా నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని 565 జాతీయ రహదారి బైపాస్ భూనిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు సోమవారం భూ నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఇన్చార్జి డిఆర్ఓ లకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ పానగల్లు నుండి సాగర్ రోడ్డు వరకు 14 కిలోమీటర్లు బైపాస్ రోడ్డు నిర్మాణం నిర్మాణంలో సుమారు 1300 మంది రైతులు భూములు ప్లాట్లు ఇండ్లు కోల్పోతున్నారు వారి లో ఇప్పటికీ 35 శాతం మంది నోటీసులు డబ్బులు రాలేదని అన్నారు అయినా పంట పొలాలు ఉన్న భూములలో ధ్వంసం చేస్తూ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు ప్రభుత్వం పునరాలోచన చేయాలని నోటీసులు రాని వారికి నోటీసులు ఇచ్చి గతంలో మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు 80 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇండ్లకు అదనంగా భూమి విలువతో పాటు ఇంటి నిర్మాణ ఖర్చులు చెల్లించాలని డిమాండ్ చేశారు వరి చేలు పత్తి వేసిన పంటలు కోతలకు వచ్చే టైంలో ధ్వంసం చేయడం సరి కాదని రెండు నెలల గడువు ఇచ్చి పంటచేలు ఉన్న దగ్గర నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,మాజీ కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, ఊటుకూరి నారాయణరెడ్డి, రఘురామరాజు, రాజేశ్వరి మల్లారెడ్డి, దుబ్బాక నాగేష్, దుబ్బాక మల్లేష్, దొండ వెంకన్న, మర్రి ముత్తయ్య, బుర్ర శంకరయ్య, బుర్ర లింగయ్య, మందడి పద్మమ్మ, నిదానంపల్లి కృష్ణయ్య, మందడి వెంకట్ రెడ్డి, బీపంగి కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

# ఆన్లైన్ వర్క్ ల వల్ల కలిగే పని ఒత్తిడిని తగ్గించాలి.

## నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా

## పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి డిమాండ్




**నల్గొండ సెప్టెంబర్ 8 అక్షర కలం ప్రతినిధి:**

నేషనల్ హెల్త్ మిషన్ నందు లుగా పనిచేస్తున్న వారికి ఆన్లైన్ యాప్ల వల్ల తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తక్షణమే వాటిని రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వాస్తవానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవటానికి, అంటువ్యాధులు ప్రబలకుండా కావలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి, ఆరోగ్యం మెరుగు పడటానికి కావలసిన ముందస్తు జాగ్రత్తలతో పాటు అవగాహన కల్పించడానికి, చిన్నపిల్లలకు టీకాలు వేయడానికి లుగా ఉద్యోగంలోకి తీసుకున్నారనీ. మారుతున్న పరిస్థితుల రిత్యా గత కొంతకాలంగా లు చేసిన పనులకు సంబంధించిన కొన్ని రిపోర్టులను ఆన్లైన్ ద్వారా పంపించాలని 2016వ సంవత్సరంలో తెలియజేశారు. డివిజన్ కార్యదర్శి విశ్వనాధులు లెనిన్, ఏఎన్ఎం14 ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గీతారాణి కోశాధికారి ఎస్ పద్మ , సరిత భవాని శారద ఎస్ రేణుక నాగమణి సిహెచ్ సరిత హైమావతి బి హరిత ఏం నిర్మల శిల్ప మాధురి అనిత సునీత జ్యోతి జీ సులోచన ఎస్ పద్మ రుక్సానా అన్నమ్మ వై శోభారాణి విజయలక్ష్మి జీవిత నాగలక్ష్మి నిర్మల కౌసల్య ఉమారాణి స్వాతి సాలమ్మ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ ఆశయాలు సాధిద్దాం

## వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**అక్షరకలం/ తిరుమలాయపాలెం:**




తిరుమలయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో విద్యుత్తు పోరాట అమరవీరుడు కాల్పుల్లో అశువులు బాసిన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు యొక్క సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పోరాటంలో తుపాకి తూటాలకు నేలకొరిగిన యువకిశోరం రామకృష్ణని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణ బదులు కావాలని ఆయన చూపిన పోరాట తెగువ ఎన్నటికీ ఈ సమాజం మరిచిపోదని ఆయన ఆశయ సాధనకు ముందుకు కదలానని అని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు కొమ్ము నాగేశ్వరరావు నిరుసుల వెంకటేష్ పి ముత్తయ్య వెంకన్న రాము స్వాతిముత్యం వీరస్వామి




# హక్కుల కోసం పోరాడితే ముందస్తు అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్య

## జాతీయ మాల మహా నాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య

**మంగపేట, సెప్టెంబర్ 08 ( అక్షర కలం ) :**



జిల్లా, నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి జాతీయ మాల మహా నాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి బయలుదేరిన జాతీయ మాల మహా నాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అత్యంత దారుణమని జాతీయ మాల మహా నాడు పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి జాతీయ మాల మహా నాడు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని మాల మహా నాడు నాయకులను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహా నాడు పోలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి జీవో నంబర్ 99ని సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి 16 పాయింట్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మాలలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకున్నా రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టి మల్ల సమ్మయ్య హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించి ఆపినా ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీయ మాల మహా నాడు పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఉద్యమించి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య ,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబాబు, మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్, జిల్లా నాయకులు కర్రీ శ్రీను, బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆరెస్ వారిపై కేసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

## నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ..

**నల్లగొండ సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :**




నల్లగొండ టూ టౌన్ పోలీసులపై తీవ్రంగా విమర్శించారు. డిఎస్పి ఆఫ్ పోలీస్ నల్లగొండ గారిని కలిసి మాట్లాడిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. నిన్న రాత్రి.. గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన చిన్న గలాటా సందర్భంగా ఘర్షణ పడ్డ ఇరు వర్గాల వారు కూడా.. వారికి వారు సమదాయించుకొని వెళ్ళిపోగా.. టూ టౌన్ సిఐ, ఎస్ఐ.. నార్కట్పల్లి కి చెందిన మట్టిపల్లి మణికంఠ ను బలవంతంగా పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి.. వారు మేము కేసు పెట్టము అన్న వినకుండా, బెదిరించి, వారిచేత రాత్రి 12 గంటల సమయంలో, టూ టౌన్ సిఐ ఎస్ఐ..డిక్టేట్ చేస్తూ బలవంతంగా పిటిషన్ రాయించుకొని... నల్లగొండకు చెందిన బబ్లు, తదితరులపై కేసు పెట్టి వారిని.. రాత్రి నుండి టూ పోలీస్ స్టేషన్ లాకప్ లో పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్ర హింసలకు గురి చేస్తున్నారని.. అన్నారు. ఇందులో ఉన్న.. బబ్లు అన్న కాంగ్రెస్ పార్టీ...అతనిని వెంటనే విడిచిపెట్టారని. ఇదేమి విధానమని కాంగ్రెస్ పార్టీ నాయకుల మెప్పు కొరకు నల్గొండ టూ టౌన్ పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే అతనిని విడిచిపెట్టి, వారిపై పెట్టేసిన కేసును వెంటనే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు.. కాంగ్రెస్ నాయకుల మెప్పు కొరకు నల్గొండ నియోజక వర్గంలో.. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మొన్న జరిగిన ఒకటో నెంబర్ గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో కూడా... టూ టౌన్ సిఐ మితిమీరి ప్రవర్తించారని... తను విగ్రహ దాతగా, వారి ఆహ్వానం మేరకు తాను అక్కడికి వెళితే.. తనను లోనికి వెళ్ళకుండా అడ్డుకున్నాడని... ఇలాంటి పోలీసుల వల్ల డిపార్ట్మెంట్ చెడు పేరు రావడమే కాదు.. ప్రశాంతంగా ఉన్న నలగొండ పట్టణంలో..గొడవల సృష్టికి మూలం అవుతున్నారని ఆరోపించారు ... ఉన్నతాధికారులు వీరిపై వెంటనే, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేకుంటే పోలీసులు ఈ విధంగానే కాంగ్రెస్ ఏకపక్ష.... వ్యవహార శైలి మానుకోకుంటే ప్రజల తిరుగుబాటును ఎదుర్కోవాల్సి వస్తుందని కంచర్ల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ పార్టీ మందడి సైదిరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి.., కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య మామిడి పద్మ, కంచర్ల విజయ రవిచంద్ర, అనిల్ తదితరులు వెంట ఉన్నారు.

# శాంతినగర్ లో శాంతి ఒప్పందం

**మంగపేట, సెప్టెంబర్ 08 ( అక్షర కలం ) :**

మండలంలోని కోమటిపల్లి మంగపేట గ్రామాల మధ్య సంద్రోనివాగు వెంబడి అడవిలో శాంతినగర్ లో గొత్తికోయులు వేసుకున్న గుడిసెలను ఇటీవల అటవీ శాఖ అధికారులు తొలగించారు. దీంతో కనీసం ఉండడానికి తగిన నివాసం లేక ఇబ్బందులు పడుతున్న గొత్తికోయులు సమస్యను పరిష్కరించడానికి సోమవారం స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి, సిపిఎం పార్టీ నాయకులు నర్రా శివ ప్రసాద్, ఎల్పీ. ముత్యాలు, దావూద్ లు చొరవ చూపి అటవీ శాఖ అధికారులు గొత్తి కోయులు మధ్య శాంతియుత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాంతినగర్ గొత్తికోయ గూడెం పెద్ద మంగయ్య తమ సమస్యలను పోలీసులు, సిపిఎం పార్టీ నాయకుల సమక్షంలో అటవీ శాఖ అధికారులకు తెలిపాడు. ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న ఇండ్లలోపల నేల మొత్తం ఊట రావడంతో ఇంట్లో ఉండలేని పరిస్థితి వచ్చిందని తెలిపాడు. అడవికి భంగం కలిగించకుండా తాము గతంలో చేసిన పోడు భూమిలోనే గుడిసెలు వేశామని, కొత్తగా పోడు చేయలేదని తెలిపాడు . సల్వాజుడుం, నక్సల్స్ బాధల కారణంగా 2011 లో తాము చత్తీస్ ఘడ్ నుండి ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడే నివసిస్తున్నామని, తమకు బ్రతుకు తెరువునిస్తున్నఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లలేమని, అటవీ శాఖ అధికారులు దయతో తాము నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరాడు. అనంతరం మంగపేట డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ( డీఆర్ఓ ) కోటేశ్వరరావు మాట్లాడుతూ 2012లో ఈ ప్రాంతంలో కేవలం మూడు గుడిసెలు మాత్రమే ఉండేవని ప్రస్తుతం సుమారు 18 గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. మీరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొజిషన్లో ఉంటే హక్కు పత్రాలు వచ్చేవని వీరు పొజిషన్లో లేకపోవడం చేత అర్హత లేకపోవడంతో హక్కు పత్రాలు రాలేదని తెలిపారు. అడవిని నరుకుతూ కొత్తగా పోడుకు పాల్పడుతున్నందున పలుమార్లు హెచ్చరించామని, అయినా వినకుండా అడవి విధ్వంసానికి పాల్పడుతున్నందున చర్యలు తీసుకోవడం తప్పడం లేదని అన్నారు. వీరి నివాసాల విషయంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఫారెస్ట్ అధికారికి, ఏటూరునాగారం ఐటీడీఏ పీవోకు వినతి పత్రాలను ఇవ్వమని కూడా సూచించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. అడవిని నరికి నివాసాలు వేసుకుంటామంటే ఉండమని చెప్పడానికి తమకు ఎలాంటి హక్కులు,అధికారాలు లేవని తమ విధి నిర్వహణను చేసుకుంటూ వెళ్ళక తప్పదని అన్నారు. గొత్తికోయులు కొత్తగా గుడిసెలు నిర్మించుకోవడానికి అనుమతులను ఇవ్వలేమని, ఈ విషయంలో నిర్ణయం రేంజర్ తీసుకోవాలని కోటేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం రేంజర్ అందుబాటులో లేరని రేంజర్ వచ్చాక ఈ విషయపై చర్చించాలని సిపిఎం నాయకులకు తెలిపారు. అంతేకాక అప్పటివరకు అడవికి ఎవరు హాని తలపెట్టవద్దని, పోడు చేసినా, గుడిసెలు నిర్మించినా చర్యలు తీసుకుంటామని పోలీసుల, సిపిఎం పార్టీ సమక్షంలో వెల్లడించారు.



# గంజాయి, డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్

**నల్గొండ సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :**

సోమవారం నాడు జరిగిన డివైఎఫ్ఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.... హైదరాబాద్ చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో 12 వేల కోట్ల విలువైన మెఫీడ్రోల్ డ్రగ్స్ ను మహారాష్ట్ర పోలీసులు పట్టుకోవడం జరిగింది. అన్నారు.. గత కొంతకాలంగా చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ ను తయారు చేస్తూ దేశ విదేశాలకు తరలిస్తున్నారు ముంబైలో బంగ్లాదేశ్ చెందిన యువతిని అరెస్టు చేయడంతో మహారాష్ట్ర పోలీసులు ఆపరేషన్ నిర్వహించి రోజువారి కూలీగా అక్కడ పనిచేస్తున్నట్టు వెళ్లి దీన్ని బట్ట బయలు చేయడం జరిగింది పేర్కొన్నారు ఆపరేషన్ నిర్వహించిన మహారాష్ట్ర పోలీసులను అభినందిస్తుమన్నారు... అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిఘా వ్యవస్థ పూర్తిగా డ్రగ్స్ అరికట్టడంలో విఫలం అయింది అని ఈ ఘటన ద్వారా తెలుస్తుంద అన్నారు... డివైఎఫ్ఐ




గా గంజాయి డ్రగ్స్ అరికట్టాలని జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహించామన్నారు ఆయన గుర్తు చేశారు... ప్రభుత్వం కెమికల్ పరిశ్రమల పేరుతో డ్రగ్స్ తయారు చేస్తున్న పరిశ్రమల మీద దృష్టి పెట్టాలని ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు....దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ తయారీ మూట తెలంగాణలో పట్టుపట్టడం అనేది భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ పట్టణ నాయకులు మేడి కిరణ్, సురవరం శివరామకృష్ణ, కుమార్ నాయక్, తరుణ్,రఘువరన్ పాల్గొన్నారు....

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం ధర్నా





**మంగపేట, సెప్టెంబర్ 08 ( అక్షర కలం ) :**

ఏటూరునాగారం నుండి రాజుపేట వరకు రోడ్డు గుంతలు పడి వాహనాలకు ఇబ్బందిగా ఉందని, త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏటురునాగారం బూర్గం పహాడు ప్రధాన రహదారిపై మండలంలోని కోమటిపల్లి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. దావూద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటూరునాగారం నుండి రాజుపేట వరకు రహదారి గుంతలు పడటంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. విచ్చలవిడిగా ఇసుక లారీలకు అనుమతి ఇచ్చి రహదారులు పాడవడానికి ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. ఇసుక దోపిడీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల కొద్ది ఆదాయం వస్తుందని దీనిపై ఉన్న చిత్తశుద్ధి రోడ్లు బాగు చేసే దానిపై లేదని విమర్శించారు. రోడ్లు గుంతలు పడి ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇసుక లారీలను అదుపు చేసి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంగపేట సీనియర్ నాయకులు నర్రా శివ ప్రసాద్, ఎల్పీ.ముత్యాలు, సిఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పూనెం నాగేష్, కుర్సం చిరంజీవి, తోలేం కృష్ణ, సిపిఎం పార్టీ మండల నాయకులు మంగయ్య, ఉప్పలపాటి రామారావు, దేవయ్య, జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా



**నల్గొండ సెప్టెంబర్ 8 (అక్షరకలం) ప్రతినిధి :**

ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటరు జాబితాలను ఈనెల 6న ప్రచురించిన నేపథ్యంలో సోమవారం అయన తన చాంబర్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముసాయిదా జాబితా ప్రకారం నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు,33 ఎంపీపీలు ఉన్నాయని, 353 ఎంపీటీసీలు ఉన్నాయని, మొత్తం 1956 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పది లక్షల 73,506 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల పై ఈ నెల 6 నుండి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9 న అభ్యంతరాల పరిష్కారం , 10 న తుది ఓటరు జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో ప్రచురించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఓటరు జాబితాలో మార్పు చేర్పులు చేసే అధికారం తమకు లేదని ,సంబంధిత ఆర్డీవోలు ఈఆర్వోల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు.సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 353 ఎంపీటీసీలకు సంబంధించి పూర్తి వివరాలను ముందుగానే తమకు ఇవ్వాలని, ఏ బూతు ఏ గ్రామంలోకి వస్తుందో జాబితా ఇవ్వాలని, ముసాయిదా ఓటరు జాబితా సైతం రాజకీయ పార్టీలకు ఇవ్వాలని కోరారు.కాగా ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, బిజెపి నుండి లింగస్వామి ,పి మోహన్ రెడ్డి, ఎం వెంకటేశం, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్ కే ఆర్ అన్సారి ,ఏ. రవీందర్, బీఎస్పీ నుండి భీమ్ ప్రసాద్, కిరణ్, టిడిపి నుండి మల్లికార్జున్, రఫీ, సిపిఐ నుండి శ్రవణ్ కుమార్, సిపిఐఎం నుండి పీ. నర్సిరెడ్డి,డి ఎస్ పి నుండి డి.వంశీ,రాంబాబు, తదితరులు ,ఉన్నారు .

## సర్వసభ్య సమావేశం

నల్గొండ సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :

ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం ఏ హఫీజ్ ఖాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .1. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి గారు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సూచనల మేరకు గౌరవ ముఖ్యమంత్రి గారు డిసెంబర్ 24 న స్థానిక పాత టౌన్ స్థలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్మించుటకు శంకుస్థాపన చేసినారని జిల్లా కలెక్టర్ గారి అనుమతితో నిర్మించాలని తీర్మానించనైనది. 2. జిల్లా కేంద్ర గ్రంథాలయము తో పాటు, నాగార్జునసాగర్, చందంపేట, మునుగోడు, దేవరకొండ తో పాటు ఇతర గ్రంథాలయ నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేయుటకు తీర్మానించినారు 3. జిల్లా గ్రంథాలయాలతో పాటు ఇతర గ్రంథాలయాల్లో పనిచేయుచున్న స్వీపర్ చార్జీలు 25 శాతం పెంచుటకు తీర్మానించినారు 4. జిల్లా గ్రంథాలయ సంస్థలలో పాటు ఇతర గ్రంథాలయంలో పాత పుస్తకాలు రద్దు చేయుటకు సంచాలకుల వారికి ప్రతిపాదన పంపుటకు కూడా తీర్మానించనైనది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన గ్రంథాలయ కార్యదర్శి, జిల్లా విద్యాశాఖ, అడల్ట్ ఎడ్యుకేషన్, పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు



# విద్యుత్ పోరాట అమరుడు సత్తెనపల్లి.రామకృష్ణ పోరాట స్ఫూర్తితో ఆశయాల సాధనకై పోరాడుతాం

**డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల.రమేష్,బొడ్డు.మధు,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్.**

**- డి.వై.ఎఫ్.ఐ,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సత్తెనపల్లి.రామకృష్ణ 27వ వర్ధంతి.**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా నాడు 2003లో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన బసీర్ బాగ్ ఉద్యమంలో అమరుడైన ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ చూపిన పోరాట తెగువను ఎన్నటికీ మర్చిపోలేమని ఆ స్ఫూర్తితో ఆశయాల సాధనకై పోరాడుతాం అన్ని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల.రమేష్,బొడ్డు.మధు,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్ లు తెలిపారు.సత్తెనపల్లి.రామకృష్ణ 27వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖానపురం హవేలీ కార్యాలయం(సత్తెనపల్లి.రామకృష్ణ భవన్)లో సత్తెనపల్లి. రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి





అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వామపక్షల ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత పోరాటం,నేటికి పాలకుల గుండెల్లో రైలు పరుగేస్తుందని వారు అన్నారు.అలాంటి మహత్తర పోరాటం వల్ల నాటి చంద్రబాబు నాయుడు టీడీపీ ప్రభుత్వమే కూలిపోయిందని,నేటికి ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన విద్యుత్ ఛార్జీలను పెంచడానికి భయపడుతున్నారని వారు అన్నారు.అలాంటి మహత్తర పోరాటంలో మన ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ అశువులు భాశాదని,సత్తెనపల్లి.రామకృష్ణ చూపిన పోరాట తెగువను ఎన్నటికీ మర్చిపోలేమని ఆ స్ఫూర్తితో ఆశయాల సాధనకై పోరాడుతాం అన్ని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రామకృష్ణ కూతురు సత్తెనపల్లి.రమ్య,డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం.వీరబాబు,జిల్లా ఉపాధ్యక్షులు రావులపాటి.నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు కొంగర.నవీన్,నాయకులు జక్కంపూడి.కృష్ణ,హవేలీ నాయకులు చల్ల.మహేష్,శ్రీరాముల.సాయి చరణ్,ఇమ్మనిల ్,ఎస్.ఎఫ్.ఐ ఖమ్మం డివిజన్ నాయకులు త్రినాథ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, సెప్టెంబర్, 8 (అక్షర కలం) ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఎప్పటిలాగే జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లాలో జ్వరాలు ప్రత్యేకించి టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి వహించేలా అవగాహన కల్పించాలని, రక్షిత మంచినీరు తాగే విధంగా ఆర్డబ్ల్యూఎస్ శాఖ, పరిశుభ్రత గురించి పంచాయతీరాజ్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో శానిటేషన్ నిరంతరం నిర్వహించాలని అన్నారు. మండలాలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలోని విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఇంకా వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు స్వీకరించాలని, ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని చెప్పారు. ఈనెల 13న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద బాగా పనిచేసిన ఉద్యోగులను మంత్రుల ద్వారా సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు.వివిధ శాఖలలో పని చేస్తూ గ్రామ పాలన అధికారులుగా నియమించబడిన వారిని వెంటనే విధుల నుండి విడుదల చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, ఇన్చార్జి డిఆర్వో వై. అశోక్ రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, శ్రీదేవి, గృహనిర్మాణ శాఖ పిడి రా,జ్ కుమార్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.కాగా ఈ సోమవారం మొత్తం 87 ఫిర్యాదులు రాగా, 55 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చాయి. 32 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి .








# రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన యువకుడి ప్రాణాలను, కాలును కాపాడినహైదరాబాద్ మలక్ పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 8 అక్షర కలం ప్రతినిధి:**

రోడ్డు ప్రమాదాలు ప్రాణాంతకమైన గాయాలకు దారితీస్తాయి. ముఖ్యంగా, ఫీమోరల్ ఆర్టరీ చీలిపోవడం, తీవ్రస్థాయిలో ఎముకల విరగడం వంటి సందర్భాల్లో. అటువంటి అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోతే రోగి ప్రాణాలు పోవచ్చు లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించవచ్చు. ట్రామా, వాస్క్యులర్, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీలో ఆశాకిరణం %-% యశోదా ఆసుపత్రి, మలక్‌పేట్‌అద్భుతమైన వైద్య నైపుణ్యం, సమన్వయపూర్వక బృందపని ద్వారా, హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డా. రంజిత్ కుమార్ ఆనందసు, వాస్క్యులర్ సర్జన్, డా. ప్రఫుల్ కిలారు, ఆర్థోపెడిక్ సర్జన్ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాకు చెందిన 20 ఏళ్ల మోకరాల పవన్ ప్రాణాలను కాపాడటమే కాక, అతని కాలును కూడా రక్షించగలిగారు. జరిగిన రోడ్డు ప్రమాదంలో రోగికి ఎడమ తొడ ఎముక విరగడంవల్ల, ఫీమోరల్ ఆర్టరీ చీలికవల్ల రక్తప్రసరణ ఆగిపోయి ప్రాణాంతక పరిస్థితి ఏర్పడింది. అటువంటి స్థితిలో అసలు అతని కాలు దక్కడమే చాలా కష్టం. ఆ పరిస్థితిలో రోగి కాలును కాపాడడం సాధ్యం కాదని వేరే ఆసుపత్రుల్లో డాక్టర్లు తేల్చేశారు. ఆ తర్వాత మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. రంజిత్ కుమార్ ఆనందసు - వాస్క్యులర్ సర్జన్, డా. ప్రఫుల్ కిలారు - ఆర్థోపెడిక్ సర్జన్ ఎముకకు ఎక్స్‌టర్నల్ ఫిక్సేషన్ ం ఫీమోరల్-పాప్లిటియల్ బైపాస్ శస్త్రచికిత్స చేసి రక్తప్రసరణనుపునరుద్ధరించారు. రోగినీ మళ్ళీ ఆసుపత్రిలో చేర్చుకునిఎడమ కాలులో హీలింగ్ అల్సర్‌తో తిరిగి చేరాడు. డా. వి. చంద్రమౌళి %-% కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ ఆధ్వర్యంలో స్ప్లిట్ థిక్నెస్ స్కిన్ గ్రాఫ్ట్ ను(%బూ+%) విజయవంతంగా చేసి 11-06-2025న రోగిని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ చేశారు.రోగిని మళ్లీ ఆసుపత్రిలో చేర్చుకుని, ఆర్థోపెడిక్ సర్జన్ డా, ప్రఫుల్ కిలారు ఆధ్వర్యంలో ది 03-07-2025న %బా=×ఖీ షఔష్ట్ర ణఖీచీ% టిటానియం ఇంప్లాంట్తో పాటు మోకాలి మానిప్యులేషన్ విజయవంతంగా చేశారు. గాయం నయమై రోగి ఆరోగ్యాన్ని పుంజకోవడంతో ది.04-07-2025న డిశ్చార్జ్ చేశారు.ఆసుపత్రినుండి పూర్తిగా డిశ్చార్జ్ అయ్యే సమయానికి రోగి పరిస్థితి స్థిరంగా ఉంది. హై-ప్రోటీన్ డైట్, వ్యాయామాలు, కాలి కదలికలు, వాకర్ సహాయంతో నడక వంటి పునరావాస సూచనలు ఇవ్వబడ్డాయి. దీర్ఘకాలిక చికిత్స ద్వారా రోగి ప్రాణం, కాలు రెండూ రక్షించబడ్డాయి.

వైద్యుల అభిప్రాయం





“ఇది సవాళ్లతో కూడిన ట్రామా కేసు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోగికి కాలి ఎముక విరుగడం మాత్రమే కాక, ఫీమోరల్ ఆర్టరీ పూర్తిగా చీలిపోవడంవల్ల ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితి. వాస్క్యులర్ బైపాస్, ఆర్థోపెడిక్ స్టెబిలైజేషన్, ప్లాస్టిక్ రీకన్స్ట్రక్షన్, చివరగా ఇంప్లాంట్ ఫిక్సేషన్ %-% ఇవన్నీ సమన్వయంతో చేయడం వల్లే రోగి ప్రాణాన్ని, కాలునుకూడా రక్షించగలిగాం. రోగి కోలుకోవడం ఆనందదాయకం.”

– డా. రంజిత్ కుమార్ ఆనందసు
కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్, మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

– డా. ప్రఫుల్ కిలారు
కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

– డా. వి. చంద్రమౌళి
కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

ఈ కేసు హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక ట్రామా, వాస్క్యులర్, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీ సేవలు, క్రిటికల్ కేర్, సమగ్ర పునరావాస వైద్య సేవలకు, మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యాలకు, నిబద్ధతకు అద్భుతమైన ఉదాహరణ.

హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి - 9705771230/9949998378

# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు

## స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యా శాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, దర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, వైద్య, ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుపై నిర్లక్ష్యం ఎందుకు

## మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి

**అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :**



బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలి ౼ సిపిఎం

చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)



అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నాడు చిన్న కాపర్తి గ్రామానికి చెందిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్ని రకాల ఆందోళనలు చేసినా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకపోతే, ప్రజలందరినీ సమీకరించి గుడిసెలు వేయవలసి వస్తోందని హెచ్చరించారు. పదిహేనున్నర ఎకరాల భూమి లో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం, పల్లె పకృతి వనం, క్రీడా మైదానం తో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ లకు స్థలం కెటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్థార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ లో దృష్టి కి ఈ విషయం తీసుకెళ్ళి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# కాంగ్రెస్ పాలన.. వాగ్దానాల వంచన

## గ్యారంటీల గారడీ.. ప్రజల నిరాశ. రాష్ట్రంలో ప్రతి వర్గం నిరాశలోనే. ముగ్గురు మంత్రులున్న సమస్యపై స్పందన ఏది. బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి. బీజేపీ భారీ నిరసన ర్యాలీ.. ఘాటైన విమర్శలు. ఖమ్మంలో ప్రజల సమస్యలతో వినతి పత్రం సమర్పణ.






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

"మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి" అనే నినాదంతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు కనబడలేదని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విమర్శించారు. ఖమ్మం జడ్పీ సెంటర్‌లో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆవరణమంతా మార్మోగించారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాంగ్రెస్ పాలనపై ఘాటైన విమర్శలు గుప్పించారు. "మార్పు నినాదాలతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్, నేడు ప్రజల విశ్వాసాన్ని మోసం చేసిందనీ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ సంతకంతో పంచిన కరపత్రాల్లో చెప్పిన ఆరు గ్యారంటీలు, అదనంగా ఇచ్చిన అరవై ఆరు హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆయన వివరించారు. విద్యారంగంలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకొస్తామని చెప్పి జీతాలకే కేటాయింపులు పరిమితం చేసిందని, మూసివేసిన పాఠశాలలు తిరిగి ప్రారంభిస్తామని చెప్పి మరిన్ని మూతపెట్టే స్థితికి తెచ్చిందని ఆయన ఉదహరించారు. గురుకుల పాఠశాలల్లో, వసతి గృహాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు విద్యార్థుల ప్రాణాలను తీస్తున్నా ప్రభుత్వం కనీసం కళ్ళెర్రజేయలేదని ఆయన ఆరోపించారు. నిరుద్యోగుల కోసం ఇచ్చిన హామీలు అన్నీ గాలిలో కలిసిపోయాయని ఆయన వివరించారు. నిరుద్యోగ భృతి రూపంలో నెలకు నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జాబ్ క్యాలెండర్‌నే అమలు చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు హామీ కూడా కాగితాలకే పరిమితమైందని ఆయన గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకం పూర్తిగా మోసమని ఆరోపించారు. నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క మహిళకూ అందలేదని, వివాహ సమయంలో ఇచ్చే లక్ష రూపాయలు, తులం బంగారం వాగ్దానం కూడా వాయువ్యమైందని వ్యాఖ్యానించారు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు బంగారు తల్లి పథకం తీసుకొస్తామని చెప్పి అమలు చేయలేదని, స్కూటీలు ఇస్తామని చెప్పి యువతను నిరాశలో ముంచేశారని ఎద్దేవా చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల రహదారులు దెబ్బతిని రవాణా అంతరాయం ఏర్పడిందని, రైతుల పంటలు నష్టపోయి వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విషజ్వరాలు, పారిశుద్ధ్య సమస్యలు పెరిగిపోతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరగడం వల్ల లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ మోసమే మిగిలిందని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానం అమలు చేస్తామని చెప్పి దాని ఊసే ఎత్తలేదని, డీఏల బకాయిలు పెరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్లు, హోంగార్డులు, పోలీసులు, రేషన్ డీలర్లు ఇలా ప్రతి వర్గం సమస్యలు పరిష్కారం కాకుండా మరింత పెరిగాయని ఆయన పేర్కొన్నారు.

నిరసన ర్యాలీ అనంతరం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ కు తరలి వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, సన్నీ ఉదయ్ ప్రతాప్, దేవకీ వాసుదేవరావు, వి రమేష్, జ్వాలా నరసింహారావు, నల్లగట్ల ప్రవీణ్ కుమార్, గుత్తా వెంకటేశ్వర్లు , మందడపు సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వర రావు, శ్రీరామనేని మనీ, తమ్మెర రజినీ రెడ్డి, మహేందర్ సింగ్, భూక్య వెంకట్, మంద సరస్వతి, వీరవెల్లి రాజేష్ , బండ్ల రీగన్ ప్రతాప్, రుద్రగాని మాధవరావు, మేకల నాగేందర్, కన్నకంటి కృష్ణ చారి , వీరంరాజు, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

## శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి

## ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం



పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు. రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పోరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :**

సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోరాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురుణ, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6 వ తేది న జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు చెందిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రచురించడం జరిగిందని, జిల్లాలో 23 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, 235 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ల లో మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని,1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విషయంలో సెప్టెంబర్ 8 న జిల్లా స్థాయి లో,మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు ఓటరు జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఎంపిడిఓ లకి తెలియజేయాలని,






సెప్టెంబర్ 9 న అభ్యంతరాలు,రాజకీయ పార్టీ ల సూచనలు పరిష్కరించటం జరుగుతుందని, సెప్టెంబర్ 10 న తుది ఓటరు జాబితాను పబ్లిష్ చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బి ఎల్ ఓ లు క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఓటును బదిలీ చేయటం, తొలగించటం పకడ్బందీగా ఆమోదం తెలపటం జరుగుతుందని,చనిపోయిన ఓటర్ల వివరాలను మరణ ధ్రువీకరణ పత్రం తో పాటు, కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో జడ్పి సీఈవో వి .వి అప్పారావు, డిపిఓ యాదగిరి,జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,డిఎల్పిఓ నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి రాజేశ్వరరావు, బిజెపి పార్టీ నుండి నర్సింహా, హబీద్,సి పి ఐ (ఎం ) గోపి,బీఆర్ఎస్ నుండి బిక్షం, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సత్యనారాయణ,సి పి ఐ నుండి వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు,వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్ ,సిపిఐ (ఎం ఎల్ ) న్యూ డెమోక్రసి నుండి డేవిడ్ కుమార్, సైదులు,ప్రజావాణి నుండి చంద్రశేఖర్, అధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట,సెప్టెంబర్ 8 (అక్షర కలం) ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 26 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 10,వైద్య ఆరోగ్య శాఖ కి 4,మున్సిపల్ కమిషనర్లకి 3, ఇతర అధికారులకు 20 ఫిర్యాదులు ,మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్,డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్ర శేఖర్, డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.


# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కల్వకుంట్ల,గంగుల,గుంటకండ్ల తదితర ప్రముఖులతో కలిసి అల్లు కనకరత్నంకు నివాళులు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త,ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వతేదీన మృతి చెందగా,దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది.ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్,మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ప్రజల అర్జీలను పరిష్కరించాలి...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**అక్షర కలం/ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్ళు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్లు వెళ్ళుటకు ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారని, అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని, మరొక కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేసుకోగా పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన యనమందల కృష్ణ బాబు, తన కుమారుడు యనమందల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించారని, అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక, తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో 8వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్సి గురుకులాల జోనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల, తనకు సొంత ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# సఫీనాకు 2025 సంవత్సరానికి రామన్ మెగసెసే అవార్డు....

**అక్షర కలం/ ప్రతినిధి :**



సఫీనా హుస్సేన్ 2007 లో ఎడ్యుకేట్ గర్ల్స్ అనే లాభాపేక్షలేని సంస్థను స్థాపించారు, దీని ద్వారా బాలికలకు (ఎక్కువగా పాఠశాల మానేసిన వారికి) విద్యను అందిస్తారు. వారు లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులను నియమించుకుని వేలాది పాఠశాలల్లో బాలికలకు విద్యను అందిస్తున్నారు. సఫీనాకు 2025 సంవత్సరానికి రామన్ మెగసెసే అవార్డు లభించింది. (ఫిలిప్పీన్స్ అధ్యక్షుడి పేరు మీద ఆసియాలో సమాజానికి నిస్వార్థ సేవ చేసిన వ్యక్తులు మరియు సంస్థలకు దీనిని ప్రదానం చేస్తారు. ఆయన ప్రజా సంక్షేమం కోసం తన పాలనను 1953 నుండి 57 వరకు పాలించి విమాన ప్రమాదంలో మరణించే వరకు పాలించారు. గతంలో కిరణ్ బేడి, %ఖూా%, అరవింద్ కేజ్రీవాల్, %×=ా%, మరియు జయప్రకాష్ నారాయణ్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును పొందిన భారతీయులలో సుపరిచితులు. ఆ సమయంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమైనప్పటికీ, సావిత్రి బాయి ఫూలే 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు, ఎందుకంటే ఆ సమయంలో బాలికల విద్యపై నిషేధం ఉంది. తరువాత ఆమె మరో 17 పాఠశాలలను ప్రారంభించింది. ఆమెను ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పరిగణించారు. మరియు నేడు మనం చూస్తున్న మహిళా సాధికారతకు ఇది పునాది.

**కంఠం శెట్టి లక్ష్మణ్‌రావు**

**విశాఖపట్నం**

# వర్గపోరు తో బలహీన పడుతున్న పార్టీలు

**అక్షరకలం/ ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో వర్గ పోరుతో పార్టీలు బలహీనపడుతున్నాయి. ఒకరికిఒకరు నువ్వెంత అంటే నువెంత అని విమర్శించుకు%శీ%టున్నారు ఎన్నికల్లో తమ తమ పార్టీనే ఎలాగైనా విజయం సాధించాలని పోటి పడుతూన్నాయి. ఒకరి తప్పులను మరొకరు ఏద్దెవా చేస్తున్నారు పార్టీలో విజయం సాధించినట్లయితే నియోజకవర్గం అభివృద్ధి కి మరింతగా చోటుచేసుకోవచ్చని చూస్తున్నారు కొంతమంది భవిష్యత్ ప్రణాళికలను ఆలోచిస్తూ పార్టీ పిరయింపుకు పోల్పడాలని చూస్తున్నారు అభ్యర్థి ఎంపికతో ఎన్నో మార్పులు చేర్పులు జరగవచ్చని గ్రామాలలో గుస గుసలు వినపడ్తున్నాయి తమకు అనుకూలంగా లేని వ్యక్తికీ పార్టీలో అవకాశం కలిగితే ఎంతకైనా తెగించాడానికి సిద్ధంగా ఉన్నట్లు వాదనలు తెలియజేస్తున్నారు. చీకటి పడే సమయాన్నికి గూటి కి చేరుకొనేవారు చర్చల జరుపుతూ సమయాన్ని మరిచిపోతున్నారు మరికొంత మంది తమపై వచ్చిన వాదనలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పర్యటనలు మొదలుపెడుతున్నారు దాంతోనైనా సానుభూతి మరింతగా సాధించవచ్చు అని ఆలోచిస్తున్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# కులం పేరుతో దూషించిన కేసులో నిందుతునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కొణిజర్ల మండలం, గుబ్బగుర్తి గ్రామానికి చెందిన నిందితుడు బచ్చు హుస్సెన్ (23 )కి కులం పేరుతో దూషించిన కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ 9500/- రూపాయిల జరిమాన విధిస్తూ.. ఖమ్మం ఎస్సి ఎస్టీ కోర్టు జిల్లా న్యాయాధికారి డి. రాంప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారని వైరా ఏసీపీ రహేమాన్ తెలిపారు. పిర్యాది కథనం ప్రకారం.. బాధితురాలు ఖమ్మం నుంచి గుబ్బగుర్తి గ్రామానికి నిందితుని ఆటోలో వచ్చింది. ఆటో దిగి ఇంటికి వెళ్లి మరల ఆటోలో తన సామాన్లు మరిచిపోయానని, నిందితునిని అడగగా నిందితుడు కులం పేరుతో దూషించాడని 23-1-2019 న కొణిజర్ల పోలీసులకు పిర్యాదు చేయగా,వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. కృష్ణ మోహన్ వాదించినారు.విచారణ అధికారి అప్పటి వైరా ఏసీపీ ప్రసన్న కుమార్, ప్రస్తుత వైరా ఏసీపీ రహేమాన్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుల్ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, హొంగార్డ్ పాషాను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందిం చారు.

# కలెక్టరేట్ ముట్టడించినభద్రాద్రి జిల్లా భద్రాచలం యం.ఆర్.పి.ఎస్, వి.హెచ్.పి.ఎస్, యం.యం.ఎస్, సి.పి.హెచ్.పి.ఎస్ నాయకులు



**అక్షర కలం/భద్రాచలంప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల భాగంగా వృద్ధులకు నాలుగు వేలు దివ్యాంగులకు ఆరు వేలు పెంచుతామని ఎన్నికలలో హామీచేసిండు ఇరవై రెండునెలలు గడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీటి పై నోరు మెదపకపోవడంతో ఈరోజు తెలంగాణలో అన్ని కలెక్టరేట్ వద్ద ధర్నాకి ఇలాంటి మంచాన ఉన్న వృద్ధులు దేక్కుంటూ వచ్చారంటే ఇక మీ ప్రభుత్వం దగ్గరపడడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంటది ఇలాంటి లక్షలదిమంది కి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవడానికి తక్షణమే మీరు పెంచుతానన్న ఆసరా పెన్షన్లను పెంచండి లేదంటే మిమ్మల్ని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడియ్యడానికి లక్షలాదిమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉన్నారుఇంకా సిగ్గు తెచ్చుకోవాల్సిన మాట ఏంటంటే రోడ్డు మీదకు వచ్చే లక్షలదిమంది వృద్ధులు వికలాంగులు ధర్నా చేస్తుంటే వీరికి బిఆర్ఎస్ గాని సిపిఐ సిపిఎం మిగతా హొమపక్ష పార్టీలు మద్దతు తెలగ పోవడం మీరు సిగ్గుపడాల్సిన విషయం కొంచెం మరొకసారి మీ ఆత్మ పరిశీలన చేసుకోండి.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కృష్ణ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆరూరి ప్రణీత్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రానికి గతంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడంతో అధికారులు దానికి సంబంధించి భూసేకరణ చేసినప్పటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కళాశాల ఏర్పాటు మరుగున పడిందన్నారు. చిట్యాలలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారని, వెళ్లలేని వారు చదువు మానేసి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శశి కుమార్, రాము, విగ్నేష్, పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**రామన్నపేట : అక్షర కలం (ప్రతినిధి)**

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా ప్రపంచాన్ని సరియైన కోణంలో చూపించే ఏకైక ఆయుధం అక్షరం అని కక్కిరేణి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ జి అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతరత్న మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పించారు. అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం అక్షరం యొక్క విశిష్టతను గుర్తిస్తూ విద్యార్థులు ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత మందికి దానం చేసిన తరగని నిధిలా వారితోనే ఉండేది విద్య మాత్రమే అని అక్షర జ్ఞానం అమ్మలాంటిది అని సమాజంలోని మానవ వికాసానికి, అసమానతులను తొలగించుటకు పలు హక్కులను కాపాడాలంటే విద్య ద్వారానే మార్పుకు సాధ్యమని అన్నారు. ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాననేత్రమే అక్షరమని వారు తెలిపారు.

**తల్లిదండ్రుల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం**





పాఠశాలలోని తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతీలో గురువు అంటే వెలిగే దీపం లాంటివారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వెన్నుముక లాంటి వారిని , తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం ఎంతో విశిష్టమైన సమున్నతమైన గౌరవం ఇస్తుందని, ఒక వ్యక్తి సమాజ పురోగతికి శ్రేయస్సుకు గురువు మార్గదర్శనం అని అలాంటి గురువులను గుర్తించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్ట రామ్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు జి. గణేష్ , పి.గోపాల్ రెడ్డి , కే. కృష్ణయ్య ,స్వర్ణలత , తనుశ్రీ తల్లిదండ్రులు గుండాల మల్లేష్ , వేముల వెంకన్న , కమలాకర్ , మల్లేష్ , ధనలక్ష్మి , సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్లో దరఖాస్తులు చేసుకొనే గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు తప్పనిసరిగా వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అలాగే అర్హులైన ప్రతి గిరిజనుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, సౌర విద్యుత్ ద్వారా పంట పొలాలలో కరెంటు సౌకర్యం కల్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధిపెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, కులాంతర వివాహం ప్రోత్సాహకం ఇప్పించుట కొరకు, గురుకులాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుట కొరకు, రైతుబంధు రుణాలు మరియు పోడు పట్టా పాస్ పుస్తకంలో పేర్లు నమోదు కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పిం చారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదుతో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ ఉదయ భాస్కర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది నరేందర్, ముత్తయ్య, భార్గవి, మోహన్, నాగేశ్వరరావు, ప్రసాద్, జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి

## సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలను నిర్మించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో పదకొండవ వార్డ్ సిపిఐఎం కమిటీ ఆధ్వర్యంలో మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినట్టిన నాటి నుండి జీఎస్టీ పేరుతో ప్రజలపై భారాలు మోపి ఇప్పుడు వాటిని సవరిస్తున్నాం అనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు లక్షల కోట్ల ధనాన్ని జిఎస్టి రూపంలో ప్రజల రక్తాన్ని పిలిచి వసూలు చేసి అంబానీ అదాని సంస్థలకు దోచిపెట్టారని ఆరోపించారు. అడ్డదారిలో దోచుకుంటూ ప్రజలకు తెలియకుండా మతం మత్తు చల్లి ప్రజలలో మధ్య చీలికలను సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాట్లు సీతారాం ఏచూరి కీలకంగా వ్యవహరించారని అటువంటి మహానాయకుడు మన మధ్యన లేనప్పటికీ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కేంద్రం బాటలోనే రాష్ట్ర సర్కారు సైతం పయనిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. రైతులకు యూరియా కూడా సరిగ్గా అందించలేని పాలకులు రైతులను ఎలా ఉద్ధరిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా మాస్ లైన్ కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక సమస్య పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహిస్తున్నామని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలను రూపొందిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీనియర్ సభ్యులు రౌతు గణపతమ్మ పిలక శివకుమారి పూలమాల వేసి నివాళులు అర్పించగా పట్టణ కార్యదర్శి కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి సభ్యులు సావిత్రమ్మ స్వరూప సూరమ్మ వెంకటేశ్వరరావు కుమారి లక్ష్మి సరోజ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955